రెడ్ అలర్ట్

◆ పేటలో అత్యధికంగా 13 సెంటీమీలర్ల వర్షపాతం నమోదు

◆ నేడు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 31 ప్రభాతవార్త: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. మధ్య బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర అల్పపీడనం శనివారం ఉదయం వాయుగుండంగా మారడంతో భారీ వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణశాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో ఇవాళ, రేపు భారీనుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు రాష్ట్రానికి రెడ్ అలర్ట్ జారీ చేశారు. ముఖ్యంగా నల్లగొండ, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. గంటకు 30 నుంచి 40కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు. కాగా, ఇప్పటి వరకు నారాయణ పేటలో అత్యధికంగా 13 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాలకు ఆరంజ్ అలర్ట్ ప్రకటించింది.

కార్యస్థానం విడిచి ఏ అధికారి బయటకు వెళ్లొద్దు

◆ అప్రమత్తంగా ఉండాలి

◆ రానున్న రెండు రోజులు భారీ వర్షాలు

◆ కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 08542 241165

◆ జిల్లా, మండల అధికారులతో కలెక్టర్ విజయేంద్రిబోయి టెలికాన్ఫరెన్స్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 31 ప్రభాతవార్త: రానున్న రెండు రోజులు భారీ, అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు చర్యలపై శనివారం ఆమె అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురియనున్న దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాణ, ఆస్తినష్టం సంభవించకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, మట్టి మిద్దెలు, కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ఎవరు నివాసం ఉండొద్దని సూచించారు. ఇలాంటి ఇండ్లపై మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులకు ముందే తెలియజేస్తే అవసరమైతే తక్షణమే వసతి కల్పిస్తామన్నారు. ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాలు, నది పరివాహక ప్రాంతాలు, చెరువులు, కుంటలు, వాగులలోకి ఎవరు వెళ్లొద్దు. పశువులను సైతం నీటిలోకి తీసుకెళ్లొద్దని, ఈతకొట్టేందుకు యువతనదులు, ప్రాజెక్టులవద్ద నీటిలోకి దిగవద్దని హెచ్చరించారు. వర్షం కారణంగా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు షార్ట్ సర్క్యూట్ వచ్చే అవకాశం ఉన్నందున వాటికి దగ్గరగా మనుషులు, పశువులు వెళ్లొద్దని, ఎక్కడైనా షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉన్న వాటిని గుర్తించి ముందే తొలగించాలన్నారు. కల్వర్టులు, రోడ్లు పొంగి పొర్లుతున్నట్లయితే వాటిని దాటే సాహసం ఎవరు చేయొద్దని సూచించారు. వర్షాల కారణంగా ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడిన ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా వ్యాధులకు గురైన వారికి తక్షణ చికిత్స అందించేందుకు వైద్యారోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరమైన చోట సహాయక చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు అందరు జిల్లా యంత్రాంగానికి అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ముందస్తు అనుమతి లేకుండా ఎవరు కార్యస్థానం విడిచి వెళ్లవద్దని, వర్షాలకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేసేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు పనిచేసే విధంగా సిబ్బందిని, ఫోన్ నంబర్ 08542 241165ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలి

● నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 31 ప్రభాతవార్త: రాబోవు రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ ఎలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ప్రోణి తుఫాన్‌గా మారినందున నాగర్‌కర్నూల్ జిల్లాలో రానున్న 48 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ రెవెన్యూ, పంచాయతీ రాజ్, నీటి పారుదల, విద్యుత్ శాఖల అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందస్తు చర్యలపై వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు స్థానికంగా ఉండాలని ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువులు, కుంటలు తెగిపోవడానికి అవకాశం ఉందనే అంచనా ఉన్న వాటిని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. రోడ్లు, కల్వర్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒక వేళ తెగిపోయిన కల్వర్టులు, ఓవర్ ఫ్లో అయిన వెంటనే అటువైపు ఎవ్వరు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న మట్టి ఇండ్లను గుర్తించి వెంటనే ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రజలు కూడా అత్యవసరమైతే తప్ప ప్రయాణం చేయడం లేదా బయటకు వెళ్లడం మానుకోవాలని కలెక్టర్ సూచించారు. మత్స్యకారులు మత్స్య వేటకు వెళ్లకూడదని, అదే విధంగా పశువులను మేతకు చెరువులు, నదుల సమీప ప్రాంతాలకు తీసుకెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లాలో కృష్ణ నది పరివాహక సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులందరు ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యవసర పరిస్థితులను అంచనాలు వేస్తూ ప్రజల ఆస్తి ప్రాణాలను కాపాడాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయం, ఆయా శాఖల అధికారులు, ఆర్డీఓలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు : నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్

రానున్న 48 గంటల పాటు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష తెలిపారు. భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎక్కడైన ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూం ఫోన్ నెం.08540-230201 కు సమాచారమివ్వాలన్నారు. ఈ కంట్రోల్ రూమ్ నిరంతరం 24/7 పనిచేస్తుందని, కంట్రోల్ రూం ద్వారా సమాచార సేకరణ కోసం ప్రత్యేకంగా అధికారిక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైన ఇబ్బందులు ఎదురైనట్లు ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపడుతామన్నారు. ఏ సమయంలోనైనా ప్రజలు ఫోన్ ద్వారా కంట్రోల్ రూంకు సమాచారం తెలుపవచ్చని సూచించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రతిపాదికన సహాయక చర్యలు చేపట్టేలా ఆయా శాఖల అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశామని కలెక్టర్ తెలిపారు.

నేడు పాలమూరులో ఎంపీ అరుణమ్మ పర్యటన



మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 31, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లాలో ఆదివారం ఎంపీ డీకే అరుణమ్మ పర్యటించనున్నారు. ఉదయం 9.30గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి 10.30గంటల వరకు జడ్చర్లకు చేరుకుంటారు. శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా ఉదయం 11గంటలకు పెద్ద గుట్ట రంగనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12గంటలకు మీనాంబరం పరుషవేదీశ్వర స్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన కార్యక్ర మంలో పాల్గొంటారు. అనంతరం జడ్చర్ల ప్రభుత్వ దవాఖానను సందర్శించే అవకాశం ఉన్నది. అనంతరం మధ్యాహ్నం 1.30గంటలకు క్రిస్టియన్ పల్లిలోని సర్వే నెంబర్ 523లో ఇండ్లు కోల్పోయిన బాధితులతో మాట్లాడనున్నారు.

వర్షాలకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట టౌన్,ఆగష్టు 31 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి మూడు రోజుల వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపిన సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. చిన్నపిల్లలు, రైతులు, వయోవృద్ధులు జాగ్రత్తలు పాటించాలి. కరెంటు స్తంభాలను, తెగిపడిన కరెంటు వైర్లను తాకకూడదు, అత్యవసరం అయితేనే ప్రయాణాలు చేయండి, ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించండి జిల్లా అధికారులతో కూడా మాట్లాడి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించడం జరిగిందన్నారు. కావున నియోజకవర్గ ప్రజలందరు రాబోయే మూడు రోజులు తగు జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ఆరోగ్యంగా ఉండాలని కోరుతున్నాను.

దంచికొట్టిన వాన

జలదిగ్బంధంలో జడ్చర్ల దవాఖాన

◆ పాలమూరులో భారీ వర్షం..

◆ జలదిగ్బంధంలో జడ్చర్ల దవాఖాన

◆ పలుచోట్లో అలుగులు పారిన చెక్ డ్యాములు

◆ నిండిన కుంటలు, చెరువులు

◆ ఎడతెరిపిలేని వానతో వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు

◆ నేడు భారీ వర్షాలు కురిసే అవకాశం

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు31, ప్రభాతవార్త: ఉమ్మడి జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం మధ్యాహ్నం వరకు ఎండతెరపి లేని వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. జడ్చర్లలోని నూతనంగా నిర్మించిన 100పడకల దవాఖానలోకి వర్షపు నీరు చేరడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు. దుందుభీ వాగుపొంగి పొర్లడంతో చెక్‌డ్యాంలు అలుగు పారాయి. మహబూబ్‌నగర్, జడ్చర్లలోని లోతట్టు ప్రాంతాలకు వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల రోడ్లకు అడ్డంగా చెట్లు పడడం, చెక్‌డ్యాంలు అలుగు పారడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. పలు కాలనీల్లో డ్రైనేజీలు నిండి వరద నీరు రోడ్లపైకి రావడంతో కాలనీవాసులు పాఠశాలల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. జడ్చర్ల నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారిపై భారీగా వర్షపు నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నేతాజీ చౌక్ వరకు వరదనీరు చేరడంతో ప్రయాణికులు ఇబ్బంది నెలకొన్నది.

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

రంగంలోకి అధికార యంత్రాంగం: జడ్చర్ల 100పడకల దవాఖానలోకి నీరు చేరడంతో విష యం తెలుసుకున్న అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు రంగంలోకి దిగారు. తాసిల్దార్ సత్యనారాయణరెడ్డి, కమిషనర్ రాజాయ్య, ప్రజాప్రతినిధులు ఎక్కడా ఇబ్బంది తలెత్తిందో ఆరా తీసి క్లియర్ చేశారు. దవాఖాన కాంపౌండ్ వాల్‌కు రంధ్రం పడడంతోపై నుంచి వచ్చిన వరద నీరంతా దవాఖాన లోకి చేరినట్లు గుర్తించి జేసీబీ సాయంతో మరమ్మతు చేసి రంధ్రం పూడ్చారు. దీంతో దవాఖానలోకి నీరు రావడం నిలిచిపోయింది. బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి దవాఖానకు చేరుకొని వర్షపు నీరు చేరడంపై అధికారులు స్పందించాలని , మరోసారి ఇలాంటి పరిస్థితి రాకుండా చూడాలని కోరారు. విషయా న్ని ఎంపీ డీకే అరుణ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. కౌన్సిలర్లు దేశవాళి సతీష్, కోట్ల ప్రశాంత్‌రెడ్డి, నాయకులు బీకేఆర్

దవాఖాన వద్ద వరదనీటిని క్లియర్ చేయిస్తున్న జడ్చర్ల తహసీల్దార్ సత్యనారాయణ, కమిషనర్ రాజయ్య

అల్వాన్‌పల్లి వాగు వద్ద చెక్‌డ్యాంను సందర్శిస్తున్న నాయకులు

తదితరులు దవాఖాన వద్ద పరిస్థితిని సమీక్షించారు.

దుందుభీ పరవళ్లు: భారీ వర్షానికి దుందుభీ పరవళ్లు తొక్కుతున్నది. దుందుభీపై నిర్మించిన చెక్ డ్యాంలు అలుగులు పారడంతో నాయకులు సందర్శించారు. మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మురళి, ఇంతియాజ్‌ఖాన్, వెంకటేశ్, బాలు అల్వాన్‌పల్లి వాగు వద్ద అలుగుపారుతున్న చెక్‌డ్యాంలను సందర్శించారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి హయాంలో రైతుల ఇబ్బందులు తీర్చేందుకు చెక్ డ్యాంలు నిర్మించడం జరిగిందని, నేడు రెండు పంటలు రైతులు దర్జాగా పండించుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి

● నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి

విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ

గద్వాల ఆగష్టు 31 ప్రభాతవార్త: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం జిరిగేలా చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అధికారులను ఆదేశించారు. శనివారం ఐ.డి.ఒ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసులు, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించడం ద్వారా ప్రతి ఒక్కరు సమాజంలో సమాన హక్కులతో జీవించాలనే స్ఫూర్తి కలిగించిందని పేర్కొన్నారు. ప్రతి అధికారి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీలు జరగకుండా బాధ్యతాయుతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని ,అన్నారు.భూ సమస్యలపై ప్రత్యేకదృష్టి సారించి జవాబుదారి తనంతో పని చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు వచ్చిన వెంటనే ఎఫ్.ఐ.ఆర్ పక్కాగా నమోదు చేయాలనిచ తప్పు కేసులు ఉంటే, వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని, కేసులు కచ్చితమైన ఆధారాలతో ఉండాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెండింగ్‌లో ఉన్న ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను కోర్టు పరిధికి తీసుకెళ్లి,తగు విధంగా రెప్రజెంట్ చేసి దానికి అనుగుణంగా విచారణ జరిపేలా చూడాలని, తద్వారా వేగవంతమైన న్యాయం జరుగుతుందని అన్నారు. పరిహార విషయంలో బాధితులకు పూర్తి సహకారం అందించాలని, పరిహారం అందించిన తర్వాత కూడా బాధితుడు దానిని సద్వినియోగం చేసుకుంటున్నాడా లేదా అనే విషయాన్ని అధకారులు పర్యవేక్షించాలని తెలిపారు. డి.వి.ఎం.సి కమిటీ సభ్యులు హాజరుకాని వారిపై అసంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. సివిల్ రైట్స్ డే రోజున డి.వి.ఎం.సి కమిటీ సభ్యులు ప్రతి గ్రామంలో ప్రజలను సమావేశ పరిచి, అధికారులతో సమన్వయము అయ్యి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీల పై వివరణలను ప్రజలకు తెలియజేయాలన్నారు. జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ మాట్లాడుతూ ...భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,21 ప్రకారం పౌరులకు సమాన హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో 118 పెండింగ్ కేసులు ఉన్నాయని, వీటిని తక్షణమే పరిష్కరించడానికి సంబంధిత శాఖలు సమన్వయం చేసుకుని పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ అధికారులు ప్రతి కేసును చట్టపరంగా సమర్థవంతంగా ప్రతినిధ్యం వహించి, కోర్టులో జడ్జి ముందుకు కేసులను తీసుకెళ్లాలని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి నెల టార్గెట్‌లు నిర్దేశించుకోవాలని, వాటిని నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని అన్నారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు ఎఫ్.ఐ.ఆర్ నమోదు విషయంలో మరింత మరు కుగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, తప్పుడు కేసులను ఎప్పటికి ప్రోత్సహించకూడదని, నిజాయితీగా న్యాయం చేయాలని, భూ సమస్యలకు సంబంధించి త్వరితగతిన పరిష్కారం చేస్తామన్నారు. బడ్జెట్ కేటాయింపులు,కాంపెన్సేషన్ విషయంలోఎటువంటి అలస్యం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల కోసం ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని కలెక్టర్ అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ కేసుల విషయంలో జీరో టోలరెన్స్ విధానాన్ని అనుసరిస్తామని, వచ్చిన ప్రతి పిటిషన్‌ను రిజిస్టర్ చేయడం జరుగుతుందని, ఆన్లైన్‌లో కూడా పిటిషన్ తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే,పోలీస్ యంత్రాంగం ఎస్సీ,ఎస్టీ కేసుల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించి, సమర్థవంతమైన న్యాయం అందిస్తామన్నారు. అలంపూర్ శాసనసభ్యులు విజయుడు మాట్లాడుతూ...ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను వేగంగా పరిష్కరిస్తామని, ప్రజలకు ప్రభుత్వం తరపున అందరికీ తోడుగా ఉండి న్యాయం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ్ చందర్, డిఎస్పి సత్యనారాయణ, ఇంచార్జీ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సరోజమ్మ, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ నుజిత, బాబు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్‌నాయక్, ఎ.డి.ఎ సక్రియ నాయక్, సి సెక్షన్ సుపరింటెండెంట్ నరేష్, డివిఎంసి మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో అంతా శిథిలం..

● పదేళ్ల పాలనలో పాఠశాలలకు మరుగుదొడ్లు కరువు

● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 31 ప్రభాతవార్త: ఆసుపత్రి అభివృద్ధి, కళాశాల పటిష్టం కోసం కావలసిన నివేదికలను వెంటనే తయారు చయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే నీరెండకు గొడుగు పట్టుకునే ఎంఎల్ఏ కాదు ఆయన ఎడతెరపి లేని వర్షంలో సైతం ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి సమస్యల పరిష్కారం కోసం చేపట్టాల్సిన చర్యలపై అధికారులను అప్రమత్తం చేసే అతి సామాన్యమైన ఎమ్మెల్యే శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి ఆసుపత్రిలో గల సమస్యలను గుర్తించారు.ఎడతెరపి లేకుండాకురుస్తున్న వర్షంలో ఆసుపత్రి సందర్శించారు.ఆసుపత్రిలోని పలువిభాగాలలో కురుస్తున్న వర్షపు నీటి సమస్యలపై అధికారులతో చర్చించారు. సమస్యలపరిష్కారానికి కావలసిన నివేదికలను వెంటనేతయారు చేయాలని అధికారులనుఆదేశించారు.రోగులకు మెరుగైన వైద్యం అందించే జిల్లా ఆసుపత్రి ఈ తరహాలో ఉంటే ప్రజారోగ్యాన్ని ఏ విధంగా కాపాడగలమనిఅధికారులను ఆయనప్రశ్నించారు. సత్వరమే ప్రభుత్వాసుపత్రిలోని సమస్యల పరిష్కారానికి కావలసిన నివేదికలను తయారుచేసిఅందించాల్సిందిగాఅధికారులను ఆయన ఆదేశించారు.

ప్రభుత్వం బాలుర జూనియర్ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే

ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను ఆయన సందర్శించి పరిశీలించారు. కళాశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ గత పదేళ్ల క్రితం నూతన మరుగుదొడ్లు నిర్మించిన అవి నిరుపయోగంగా ఉన్నాయని వాటి వలన విద్యార్థులకు ఎలాంటి ఉపయోగం లేదని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.అందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులకు మాట్లాడుతూ 15 రోజుల్లో కళాశాలలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని ఆదేశించారు. అభివృద్ధికి సంబంధించిన నిధుల విషయంలో నివేదికలు తయారుచేసి ఇవ్వాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. యుఆర్ఎస్ పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించి విద్యార్థుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంను ఆయన పరిశీలించి నాణ్యవంతమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో వైద్యం విద్య పై ప్రత్యేక దృష్టి సారించాలని అందుకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పరిస్థితిని పరిశీలించిన అడిషనల్ ఎస్పీ రాములు

బాలానగర్,ఆగష్టు 31 ప్రభాతవార్త : బాలానగర్ మండల కేంద్రంలో రోజు రోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్ పరిస్థితిని జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు పరిశీలించారు. శనివారం ఈ మేరకు బాలానగర్ ఎస్సై తిరుపాజి ఆధ్వర్యంలో స్టాపర్స్ పనితీరు, వాహనాల వేగాన్ని అదుపు చేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అడిషనల్ ఎస్పీకి వివరించారు. ముఖ్యంగా వర్షాల నేపథ్యంలో అతివేగంతో ప్రయాణిస్తే వాహనాలు అదుపుతప్పే ప్రమాదం ఉందని వాహనదారులు జాగ్రత్తగా నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించి ప్రయాణం చేయడం వల్ల ప్రాణహాని జరిగే అవకాశం తక్కువ అని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

ఉగ్ర కృష్ణమ్మ..

◆ కృష్ణాబేసిన్‌లో పోటెత్తిన వరద

◆ నిండుకుండల్లా ప్రాజెక్టులు

◆ జూరాల 45గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

◆ 2,95,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు

◆ శ్రీశైలం నుంచి 10గేట్ల ద్వారా దిగువకు..

జూరాల నుంచి దిగువకు విడుదలవుతున్న వరద

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 31, ప్రభాతవార్త: ఎగువన కర్ణాటక ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టులకు వరద ఉధృతి పెరిగింది. కర్ణాటకలోని ఎగున నుంచి జూరాల డ్యాంకు భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. శనివారం జూరాలకు రాత్రి 9గంటల వరకు అందిన సమాచారం మేరకు 3,36,000 క్యూసెక్కుల వరద చేరగా 45గేట్లు ఎత్తి స్పిల్ వే ద్వారా 3,34,688 క్యూసెక్కులు దిగువకు వదిలారు. పవర్ హౌజ్‌కు 19వేల683క్యూసెక్కులు వదిలారు. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 8.145టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లోని విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. జూరాల ఎడమ కాలువకు 550క్యూసెక్కులు, కుడి కాలువకు 620,ఆర్డీఎస్ లింక్‌కెనాల్‌కు50, కోయిల్‌సాగర్‌కు 315క్యూసెక్కులు విడుదల చేశారు. జూరాల నుంచి మొత్తంగా 3,28,554 క్యూసెక్కులు అవట్‌ఫ్లో నమోదైంది.

-నారాయణపూర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది. మధ్యాహ్నం ఒంటిగంటకు అందిన సమాచారం మేరకు ప్రాజెక్టుకు 1,85,000 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో నమోదు అయింది. దీంతో ప్రాజెక్టు 30గేట్లు ఎత్తి 1,78,500 క్యూసెక్కులు దిగువకు విడుదల చేసినట్

రైతులకు రుణమాఫీని వెంటనే చేయాలి

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

నారాయణపేట టౌన్,ఆగష్టు 31 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రైతుల రూ. 2 లక్షల రుణ మాఫీని ప్రతీ రైతుకు అందించాలని, బ్యాంకర్లు కొర్రీలతో రైతులను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలను నివారించాలని, రేషన్ కార్డు, పాస్ బుక్కు, అకౌంట్‌హోల్డ్ తదితర టెక్నికల్ కారణాలతో రైతుకు రుణ మాఫీని నిరాకరించడం సరైంది కాదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు పి. రాములు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో అప్పులపాలై ఆగమైన రైతులకు రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం రైతుల రూ. 2లక్షల రుణమాఫీ నిర్ణయం ఎంతో కొంత ఊతం ఇస్తుందని ఈ మంచి నిర్ణయాన్ని ప్రతిరైతు ఖాతాకు రెండు లక్షల రుణం మాఫీ సొమ్ము చేరేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతుల పంట పొలాలు తీవ్రంగా నష్టపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు దేవదాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గిరిజన ఆర్థిక సంక్షేమ సహకార సంస్థ చైర్మన్‌గా బిల్లానాయక్

నారాయణపేట టౌన్,ఆగష్టు 31 ప్రభాతవార్త: తెలంగాణ గిరిజన రాష్ట్ర ఆర్థిక సంక్షేమ సహకార సంస్థ చైర్మన్‌గా బిల్లానాయక్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బంటి వేణుగోపాల్ బొకేను అందజేశారు. సహకార సంక్షేమ సహకార సంస్థ చైర్మన్‌గా ఎన్నుకోబడిన బిల్లా నాయక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేషన్ చైర్మన్ జాబితాలో నామినేట్‌గా ఎన్నికైనందుకు వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు మాజీ మార్కెట్ కమిటి చైర్మన్, ముదిరాజ్ సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఋషికుమార్ ముదిరాజ్, రాష్ట్ర నిరుద్యోగ జెఏసి చైర్మన్ నీలం వెంకటేష్ ముదిరాజ్, చిట్టెం ప్రణీత్‌కుమార్ పాల్గొన్నారు.అనంతరం ఆయనమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న సంక్షేమ పథకాలను మనవారికి పూర్తి అవగాహన కల్పించి, దశ దిశ చూయించి సద్వినియోగపరిచేలా కృషి చేయాలన్నారు. పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పియులో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 31 ప్రభాతవార్త: పాలమూరు యూనివర్సిటీలో సింతటిక్ అథ్లెటిక్ ట్రాక్ సమీపాన రూ.4.4 కోట్ల అంచనా వ్యయంతో గ్యాలరీ గదుల నిర్మాణం కోసం రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ నిర్ధిష్ట గడువులోపు నాణ్యమైన మెటీరియల్‌తో గ్యాలరీ గదుల నిర్మాణం పూర్తి చేయాలని ఇంజినీర్లను ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ రవిందర్, ఫైనాన్స్ ఆఫీసర్ బాలకృష్ణ, ఇంజనీర్లు నారాయణనాయక్, శ్రీనివాసులు, సూర్య పాల్గొన్నారు.

శనేశ్వరస్వామి దేవాలయంలో త్రయోదశి పూజలు

నారాయణపేట టౌన్,ఆగష్టు31 ప్రభాతవార్త: నారాయణపేట పట్టణంలోని శనీశ్వరస్వామి దేవాలయంలో శనివారం పుష్యమి నక్షత్ర శనిత్రయోదశి సందర్భంగా భక్తులు స్వామివారికి నల్లటి వస్త్రాలతో పాటు నీలిరంగు పుష్పాలు నైవేద్యం సమర్పించి తైలాభిషేకం నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగేందర్ మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ చేశారు. పట్టణ ప్రజలు, మహిళలు పరిసర ప్రాంత ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆకస్మిక వర్షాల వల్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి

●వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్‌గౌడ్

పెబ్బేరు ఆగష్టు31 ప్రభాతవార్త: ఆకస్మిక వర్షాల వల్ల ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ పాత ఇల్లు మట్టి ఇండ్లలో, చెట్ల కింద, కరెంట్ తీగల కింద, బోర్ బావిలా దగ్గర ,కరెంట్ తీగల వద్ద ఉండకుండా తగు ప్రదేశాలకు వెళ్ళాలని కోరుతూ ఇళ్ళలో నుంచి ఎవరు బయటికి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వర్షాల వల్ల వనపర్తి జిల్లా పరిధిలోని ఎక్కడైనా సమస్యలు వస్తే రెవెన్యూ అధికారులకు గానీ, పంచాయతీ సెక్రటరీలకు, పోలీసు యంత్రాంగానికి కానీ, నా దృష్టికి గానీ మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసుకెళ్ళాలని సూచించారు. వర్షాల వల్ల నష్టం చేకూరిన వారికి ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్ళి వారికి ప్రభుత్వం పరంగా అండగా ఉండేలా అధికారులతో మాట్లాడి న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని అని అన్నారు.

బాధితుడికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే

ఆత్మకూర్ ఆగష్టు 31, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జహంగీర్ తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో విషయం తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి శనివారం రోజు బాతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎల్లవేళలా ఆదుకునేందుకు తాను ముం దుంటానని ఎమ్మెల్యే వెల్లడించారు. జహంగీర్‌కు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను కార్పొరేట్ ఆసుపత్రిలో స్థాయిలో వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దైవచింతన అలవర్చుకోవాలి : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మకూర్ ఆగష్టు 31 ప్రభాతవార్త: సమాజంలో ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి విజ్ఞప్తి చేశారు. శనివారం రోజు ఆత్మకూరు మండలంలోని దేవరపల్లి గ్రామంలో వల్లభ సూరి స్వామి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వల్లభ శవరి స్వామి పల్లకి సేవను ఎమ్మెల్యే స్వయంగా మూసి భక్తి భావం చాటుకున్నారు. దైవచింతల ద్వారానే సమాజంలో అన్ని రుగ్మతలను సమాధానం లభిస్తుందని ప్రతి ఒక్కరూ భయం భక్తితో మెలగాలని ఆయన సూచించారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి అర్చకులు శాలువాతో సన్మానించి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసిరాజు యాదవ్, పరమేష్, రహమతుల్లా, శ్రీనివాసులు, ఆంజనేయులు తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపికి స్వాగతం పలికిన మాజీ జెడ్పి చైర్ పర్సన్

పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలుకుతున్న సరితమ్మ

గద్వాల ఆగష్టు 31 ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ఎస్సీ, ఎస్టీ, మానిటరింగ్ కమిటీ సమావేశానికి విచ్చేసిన నాగర్‌కర్నూల్‌పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి కి జమ్మిచేడు వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన పలువురికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మండలాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్నూలు ఎంపీ నాగరాజును సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

గద్వాల ఆగష్టు 31 ప్రభాతవార్త : కర్నూల్ ప్రస్తుత టిడిపిఎంపీ పంచలింగాల నాగరాజును శనివారం గద్వాల పట్టణంలోని డీకే బంగ్లాలో మాజీ శాసనసబ్యులు డీకే భరత సింహారెడ్డి ఘనంగా సన్మానం చేశారు. ఎంపీ నాగరాజు మాజీ ఎమ్మెల్యే డీకే భరత సింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా డీకే భరత సింహారెడ్డి ఎంపీ నాగరాజును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి శివారెడ్డి, బిజెపి నాయకులు కృష్ణం రాజు, ధరూర్ కిష్టన్న, రఘు గౌడ్ తదితరులు ఉన్నారు.

సామాన్యులకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

◆ మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మకూర్ ఆగష్టు31 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి వెల్లడించారు. శనివారం రోజు ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పరోరి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయినటువంటి చెక్కులను ఆయన పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలైన సామాన్యులకు అండగా ఉండి సంక్షేమ పథకాలను అందించడం లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల రూపాయల రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందని ఇప్పటికి రుణ మాఫీ అందరిదారులు ఇలాంటి అపోహాలకు గురికావాల్సిన అవసరం లేదని ఇప్పటికే 70 శాతం మేరా పూర్తయిన నేపథ్యం లో మిగతా రైతులకు కూడా సాంకేతికపరమైన ఇబ్బందులను తొలగించి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయడమే ప్రభుత్వ ధ్యేయ మని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఎంపీడీఓ సుజాత,తహశీల్దార్ రాజు ,వనపర్తి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మిగిలి గంగాధర్‌గౌడ్, మఖ్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజు యాదవ్,ఆత్మకూర్ మండల పార్టీ అధ్యక్షులుపరమేష్,సీనియర్ నాయకులు రహమతుల్లా,నల్లగొండ శ్రీనివాసులు,వెంకటన్న,గణేష్,మహమూద్,మచ్చేందర్‌గౌడ్, తదితరులతోపాటుగాపలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే

ఆత్మకూరులో పలు వీధులలో కాలినడకన పర్యటిస్తున్న ఎమ్మెల్యే

ఆత్మకూర్ ఆగష్టు 31 ప్రభాతవార్త: గర్జన రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆత్మకూరు మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి విజ్ఞప్తి చేశారు. శనివారం రోజు భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆత్మకూర్ పట్టణంలోని పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహ ఇల్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో శాసనసభ్యులు పరామర్శించి ప్రభుత్వం తరపున ఆదుకునేందుకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా మండలంలోని పలు గ్రామాలలో శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లలో ప్రజలు ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసేలా అధికారులు 24 గంటల సంసిద్ధంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుకంగాసర్గోడ్ తులసిరాజుయాదవ్, పరమేష్, రమహతుల్లా,నల్లగొండశ్రీనివాసులు, గణేష్,మధు, వెంకటన్న, తదితరులతో పాటుగా పలువురు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్య వ్యాపారం కాదు.. సమాజ సేవ

◆ దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

సత్యనారాయణను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

కొత్తకోట ఆగష్టు 31 ప్రభాతవార్త: విద్య అనేది వ్యాపారం కాదని అది ఒక సమాజ సేవగా అందరు భావించాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కొత్తకోట మండలం పామాపురం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ మున్నూరు శేఖర్ పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఇటీవల పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేసిన సూర సత్యానారాయణ ఇంటికి వెళ్లి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ విద్య అనేది వ్యాపారం కాదు సేవగా భావించి గ్రామీణ విద్యార్థులకు విద్యా బోదనలను చేసి రిటైర్డ్ అవుతున్న సందర్భంగా మంచి పని చేసే వాళ్లను మంచి మనుషులను గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మండల విద్యాధికారి కృష్ణయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిమపల్లి, జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, మాజీ సర్పంచ్ బాలనారాయణ, మాజీ సీడీసీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాబు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, సూర చంద్రశేఖర్, అమృత్ రాజ్, గోపాల్, శివరాములు, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజలకు సేవ

■ గుంజు స్వచ్ఛంద సేవా సంస్థ మండల అధ్యక్షుడు రమేష్

నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న మండల అధ్యక్షుడు రమేష్

కోయిల్‌కొండ,ఆగష్టు 31 ప్రభాతవార్త: గుంజు స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా మండలంలోని ప్రజలకు సేవ చేయడం ఎంతో తృప్తినిస్తుందని మండల గుంజు సేవా సంస్థ అధ్యక్షుడు పెరికి వీడు రమేషన ముదిరాజ్ అన్నారు. మండలంలోని పెరికివీడు గ్రామానికి చెందిన రమేష్ ముదిరాజ్ హైదరాబాద్‌లో ఓ చిన్న కాంట్రాక్టర్‌గా ఉంటూ పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నాడు. పేద ప్రజలకు సేవ చేయాలనే ఒక ఆలోచన రమేష్ ముదిరాజ్ మదిలో తట్టింది. ఆలోచన పెట్టిన వెంబడే స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసుకుని ఆ సంస్థ ద్వారా ముందుగా తనసొంత గ్రామమైన పెరికివీడు నుంచే నిరుపేద ప్రజలకు నిత్యావసర సరుకులు, దుస్తులు, అత్యవసర వస్తువులు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు ఉచితంగా పంపిణీ చేస్తూ తనదైన శైలిలో ముందుకు వెళుతున్నాడు. పేద ప్రజలకు సేవలందిస్తున్న పెరికివీడు రమేష్ ముదిరాజ్‌కు మండల వ్యాప్తంగా మేధావులు, ప్రజలు అభినందనల వర్షం కురిపిస్తున్నారు. సమాజంలో ఎంతోమంది కొందరికి మాత్రమే ఉంటుందనిప్రజలు చర్చించుకోవడం జరుగుతుంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని పెరికివీడు రమేష్ ముదిరాజ్‌ను ప్రజలు కోరుతున్నారు.

పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యే జీఎంఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

భూత్పూర్,ఆగష్టు 31,ప్రభాతవార్త: పాతపెన్షన్‌ను పునరుద్ధరించి పాత విధానాన్నే అమలు చేయాలని కోరుతూ తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(టీఎస్‌సీపీఎస్) ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా శాఖ అధ్యక్షుడు సనాతన బాలస్వామి ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)ను స్వయంగా కలిసి వినతిపత్రం అందజేశారు.స్పందించిన ఎమ్మెల్యే జీఎంఆర్ పాతపెన్షన్ విధానంపై ఉద్యోగులు గత కొన్నేళ్లుగా పోరాటం చేస్తున్నారని,ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని స్వయంగా కలిసి **సీఎం దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే జీఎంఆర్...**హామీ ఇచ్చినట్లు సనాతన బాలస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేఎం చంద్రకాంత్,జిల్లా బాధ్యులు విజయ్,లక్ష్మయ్య,ఖాదర్,కృష్ణారెడ్డి,సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నట్లు టీఎస్‌సీపీఎస్ఈయు జిల్లా అధ్యక్షుడు సనాతన బాలస్వామి తెలిపారు.

పకడ్బందీగా బి ఫార్మసీ పరీక్షలు

పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన రిజిస్ట్రార్ డా. మధుసూదన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 31 ప్రభాతవార్త: పాలమూరు యూనివర్సిటీలో పరిధిలో బి ఫార్మసి 6 సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి.శనివారం పరీక్ష కేంద్రాన్ని రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి ఆకస్మికంగాతనిఖీ చేసి విద్యా ర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్వశ్చన్ పేపర్స్‌లో ఏవైనా ప్రింటింగ్ సమస్య ఉంటే చీఫ్ సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లాలని ఉన్నారు. రిజిస్ట్రార్‌తో పాటు చీఫ్ సూపరింటెండెంట్ డా. నూర్జహాన్ ఉన్నారు.

మునగాలలో ఐమాక్స్ లైట్ ఏర్పాటు

మునగాలలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఇటిక్యాల ఆగష్టు 31 ప్రభాతవార్త: మండల పరిధిలోని మునగాల గ్రామంలో ని ఎంబి చర్చి దగ్గర ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు కొప్పుల ప్రభాకర్ రెడ్డి సూర్య కాంతరెడ్డి , కిరణ్ కుమార్ రెడ్డి, అనంతరెడ్డి, డిసిసి జనరల్ సెక్రటరీ జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, రఫీ, ఇబ్రహీం, ఏసోబు రాజు, అశోక్, బోయ వెంకటన్న, ఏఫోను రమేష్, మద్దిలేటి నరేష్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

ఆంజనేయస్వామికి పుష్కరస్నానం


ఆంజనేయస్వామికి పుష్కరస్నానం ఏర్పాట్లు చేస్తున్న భక్తులు

మక్తల్,ఆగష్టు31 ప్రభాతవార్త: మండలంలోని సామన్‌పల్లిలో శ్రావణమాసం ముగింపు సందర్భంగా శనివారం ఆంజనేయస్వామికి పుష్కరస్నానం శాస్త్రోక్తంగా నిర్వహించారు. తెల్లవారుజామునే కాలినడకన కృష్ణానది నుంచి తీసుకువచ్చిన పవిత్ర జలాల కలశాన్ని ఊరేగింపుగా ఆలయం వరకు తీసుకువచ్చారు. అనంతరం దేవ పండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామివారికి పుష్కరస్నానం చేయించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడంతో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజ్‌జోషి, గ్రామస్తులు, భజన మండలి భక్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

కల్వకుర్తి డీసీసీబీ బ్యాంక్‌ను సందర్శించిన డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి

మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి

కల్వకుర్తి, ఆగస్టు 31 ప్రభాతవార్త: ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి సారి కల్వకుర్తి డీసీసీబీ బ్యాంకును చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మొదటిసారి వచ్చిన డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో కప్పి ఘనంగా సన్మానించారు. ఈ నెల 27న జిల్లా కేంద్రంలోని డీసీసీబీ ఆడిటోరియంలో కలిసి కల్వకుర్తి డీసీసీబీ కల్వకుర్తి బ్యాంకులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించినందుకు స్పందించి వచ్చినందుకు కల్వకుర్తి పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మేనేజర్ చాంబర్‌లో అన్ని పీఏసీఎస్‌ల చైర్మన్‌లు, సీఈఓలతో సమస్యల పరిష్కారానికి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్,చైర్మన్‌లు తలసాని జనార్ధన్‌రెడ్డి, తుమ్మల సురేందర్‌రెడ్డి,గుర్వయ్యగౌడ్,శ్రీనివాస్‌రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ రఘు నాథ్‌రెడ్డి, సీఈఓలు వెంకట్‌రెడ్డి, శ్రీనివాసులు, విష్ణుమూర్తి, వెంకటయ్య, బాల్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎర్రశేఖర్

మహబూబ్‌నగర్, ఆగస్టు 31, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలోని సుభాష్‌నగర్‌లోని సత్యమన్న వ్యాయామ శాలలోని ఆంజనేయస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలో కలశపూజ సందర్భంగా స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆయన వెంట నాయకులు కృష్ణమోహన్,వ్యాపారవేత్త శరత్ ఉన్నారు.

వృద్ధులకు ఆయుర్వేదం ఉత్తమమైనది

-జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సురేష్

ఆయుర్వేద ఆయుష్ కార్యక్రమ కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

కల్వకుర్తి, ఆగస్టు 31 ప్రభాతవార్త: వృద్ధులకు ఆయుర్వేద చికిత్స ఎంతో ఉత్తమమైనదని జిల్లా ఆయుష్ కార్యక్రమ అధికారి జిల్లా సురేష్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఎల్లికల్ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆయుర్వేద కార్యక్రమం నిర్వహించారు.నేషనల్ ఆయుష్ మిషన్ తరుపున జీరియాట్రిక్-వయో వృద్ధుల అన్ని రకాల ఆరోగ్య సమస్యలను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 70కి పైగా వృద్ధులు పాల్గొని వైద్య సేవలు పొందారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో వచ్చే అనేక రోగాలకు ఆయుర్వేద వైద్యంలో అత్యుత్తమ చికిత్సలు ఉన్నాయని, వీటిని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సురేష్, వైద్య శిబిరం సీనియర్ డాక్టర్ గాయత్రి, డాక్టర్ శ్రీదేవి, ఫార్మసిస్ట్‌లు నర్మద, బిచ్యానాయక్, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

గ్రామాలలో సోదర భావంతో కలిసి ఉండాలి

ఇటిక్యాల ఆగష్టు 31 ప్రభాతవార్త : గ్రామాలలో కుల మతాలకు అతితంగా సోదరభావంతో అన్నదమ్ముల్లా కలిసి ఉండాలని ఆర్ ఐ భీమ్ సేన్ రావు గ్రామ ప్రజలకు వివరించారు. శనివారం పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని షాబాద్ గ్రామంలో కుల మతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉండాలని దళితులపై వివక్ష చూపరాదని సమాజంలో అందరూ కూడా అన్నదమ్ముల్లా సోదర భావంతో గ్రామ అభివృద్ధి కోసం ప్రజలంతా ఒక్కటిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రికార్డు అసిస్టెంట్ ఈశ్వర్,అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్త , గ్రామ పెద్దలు పాల్గొన్నారు

భూత్పూర్‌లో చెరువులు,కుంటలకు జలకళ

-పొంగి అలుగు పారుతున్న చెర్వులు, చెక్‌డ్యాంలు

భూత్పూర్,ఆగష్టు31,ప్రభాతవార్త: శుక్రవారం అర్ధ రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా పల్లెలు,పొలాలు,చెర్వులు,కుంటలు, చెక్ డ్యాంలు జలకళను సంతరించుకున్నాయి.ఎక్కడ చూసినా చెర్వులు,కుంటలు నిండి నిండు కుండల్లా కనిపిస్తున్నాయి.వర్షాల కారణంగా పల్లెలు,పచ్చని పంట పొలాలతో దర్శనమిస్తున్నాయి.రొడ్డు ప్రక్కలా కాలువలు, కుంటలు,చెర్వులు,చెక్‌డ్యాంలు నిండి అలుగులు పారుతూ తటాకాలను తలపిస్తున్నాయి. భూత్పూర్ మండలంలోని పలు చెర్వులు,కుంటలు నిండి జలకళతో కళకళలాతున్నాయి.కొన్ని చోట్ల అలుగులు పారుతూ రోడ్లపై వరదనీరు నిండి రాకపోకలకు అంతరాయ

పాఠశాలల బాలబాలికలను పోతులమడుగు-గోపన్నపల్లె కాజ్‌వేను దాటిస్తున్న పోలీసులు

రావులపల్లె పరిసర ప్రాంతాలలో చెక్‌డ్యాంలు పొంగి పారుతున్న దృశ్యం

అన్నాసాగర్‌కు సమీపంలో చెక్‌డ్యాం పారుతున్న దృశ్యం

మేర్ప డింది.భూత్పూర్ మండలంలోని వెల్కిచర్ల గ్రామంలో ఎడతెరిపిలేని వర్షానికి ఓ ఇల్లు కూలి నేల మట్టమైంది.పట్టణంలోని అమిస్తాపూర్ వద్ద,పాల్‌కొండ వద్ద జిల్లా రోడ్డుపై ఉన్న వంతెనలు వర్షం కారణంగా నీటి పాటుతో పారుతున్నాయి. మండలంలోని పోతుల మడుగు-గోపన్నపల్లి రోడ్డులో ఉన్న కాజ్‌వే మూడ డుగుల ఎత్తులో వరదనీరు ప్రవహిస్తూ రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడింది. పాఠశాలలకు వెళ్లే బాల బాలికలు కాజ్‌వే దాటేందుకు వారి తల్లితండ్రులు, పోలీసుల్ని ఆశ్రయిస్తున్నారు.విషయం తెల్సుకున్న తహశీల్దార్ రాజుతో పాటు ఇతర రెవెన్యూ అధికారులు,మండలకాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పోతులమడుగు గ్రామ మాజీ సర్పంచి హరి యానాయక్,మాజీ ఉపసర్పంచి కోట్లకిష్టయ్య, భూత్పూర్ పోలీసులు, బాల బాలికల తల్లితండ్రులు నిండిగా పారుతున్న గోపన్నపల్లి కాజ్‌వే వద్దకు చేరుకుని పాఠశాలల బాలబాలికలను రోడ్డును దాటించారు.మండలంలోని రావుల పల్లిలో చెక్‌డ్యాంలు, చెర్వులు అలుగులు నిండుగా పారుతున్నాయి. వర్షా కాలమారంభం తర్వాత ముందెన్నడూ లేని విధంగా ఎడతెరిపిలేని వర్షం కారణంగా భూత్పూర్ పట్టణ పరిసర ప్రాంతాలతో పాటు మండలంలోని పలు గ్రామాలలో చెక్‌డ్యాంలు నిండి జలకళను సంతరించుకున్నాయి.దాదాపుగాముప్పయ్ గంటలపాటు ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి భూత్పూర్ మండలం జలకళతో నిండుకుని నిండుకుండల్లా దర్శనమిస్తున్నాయని చెప్పకతప్పదు.

దుందుభి వాగు ప్రవాహం

- ప్రజలెవ్వరు వాగు దాటకూడదని పోలీసుల హెచ్చరిక

ప్రవహిస్తున్న దుందుభి వాగు, భారీకేడ్లను ఏర్పాటు చేసిన తహసీల్దార్ ఇబ్రహీం, సీఐ నాగర్జున

కల్వకుర్తి, ఆగస్టు 31 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలంలోని రఘుపతిపేట వద్ద దుందుభి వాగు ప్రవాహం శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు శనివారం సాయంత్రం 4 గంటలకు దుందుభీ వాగు ప్రవాహం ప్రారంభమైనట్లు గ్రామ ప్రజలు పేర్కొన్నారు. వర్షాలు ఎడతెరిపి లేకుండా కురియడంతో వాగు ప్రవాహం ఉధృతంగా పొంగే అవకాశం ఉన్నందున వాగు దాటడానికి ప్రజలెవ్వరు ప్రయత్నం చేయకూడదని కల్వకుర్తి ఎస్‌ఐ మాధవరెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. సాహసాలు చేసి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని పరివాహక ప్రాంత రైతులు, గ్రామాల ప్రజలు దుందుభి వాగు దాటకూడదన్నారు. వర్షాలు కురుస్తున్న తరు ణంలో ప్రజ లు వాగుపై నుంచి రాకపోకలు బంద్ చేసుకోవాలని, ప్రవాహం తగ్గిన తర్వాతనే ప్రయాణాలు పెట్టుకోవాలన్నారు. రాత్రి 7గంటల సమయానికి ప్రవాహం ఎక్కువ కావడంతో కల్వకుర్తి తహసీల్దార్ ఇబ్రహీం, సీఐ నాగ ర్జునలు వాగును పరిశీలించి తెల్కపల్లి వైపునకు వెళ్లే రహదా రినిబారీకేడ్లు పెట్టిమూసివేశారు.బైక్‌లపై, కారులలో ప్రయాణం చేసే వారు జాగ్రత్తలు పాటించాలన్నారు. వరద ఉధృతి తగ్గే వరకు ఎవరు అటువైపు వెళ్లకూడదని హెచ్చరించారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న దుందుభి వాగు

దుందుభి వాగు వద్ద ఏర్పాటు చేసిన కంచె

ఊర్కొండ, ఆగస్టు 31 ప్రభాతవార్త: గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో శనివారం తాడూర్ మండలంలోని శిర్సవాడ గ్రామ శివారులోని దుందుభి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఊర్కొండ మండలంలోని మాధారం గ్రామానికి ప్రజలెవ్వరు కాలినడకన, వాహనాల ద్వారా దుందుభి వాగు మీదుగా శిర్సవాడ, నాగంకర్నూల్, జడ్చర్ల ప్రాంతాలకు రాకపోకలు కొనసాగించవద్దని ఊర్కొండ మండల ఎస్‌ఐ వీరబాబు సూచించారు. ప్రజలెవ్వరు దుందుభి వాగు దాటకుండా ఆయన పోలీస్ సిబ్బందితో కలిసి రోడ్డుకు అడ్డంగా ముళ్ల కంచెను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆదివారం కూడా భారి వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల ప్రజలందరు అత్యావసరం ఉంటే తప్ప బయటకు రాకూడదని, మట్టి ఇండ్లలో ఉండే వారు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని మండల ప్రజలకు సూచించారు.

నసరుల్లాబాద్ టు అల్వాన్‌పల్లి బాటబంద్

- ఎవరు కల్వర్టును దాటి వెళ్లొద్దు : సీఐ ఆదిరెడ్డి

వాగును పరిశీలిస్తున్న సీఐ ఆదిరెడ్డి

జడ్చర్ల, ఆగస్టు31, ప్రభాతవార్త: జడ్చర్ల నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షం కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ ఆదిరెడ్డి సూచించారు. మండలంలోని నసరుల్లాబాద్ చెరువు అలుగు పారడంతో వరద ఉధృతంగా ప్రవహిస్తుందని తెలిపారు. శనివారం ఆయన నసరుల్లాబాద్ – అల్వాన్‌పల్లి వాగును రోడ్డును పరిశీలించారు. నసరుల్లాబాద్ చెరువు అలుగెల్లడంతో అల్వాన్‌పల్లి వాగులోకి వరద నీరు ప్రవహిస్తున్నందునా రాకపోకలకుఇబ్బంది కలుగుతుందని,నీటిలో కొట్టుకుపోయే ప్రమాదం ఉన్నందునా వరదఉధృతి తగ్గే వరకుఎవరు కూడా ఈ దారిలో వెళ్లొద్దని సూచించారు. నసరుల్లాబాద్‌వెళ్లాలనుకునేవారుజడ్చర్ల మీదుగా వెళ్లాలని సీఐ సూచించారు.

పొంగుతున్న మన్నెవాగు.. నిలిచిన రాకపోకలు

మన్నెవాగు బ్రిడ్జిపై వరదనీరు పోటెత్తడంతో రాకపోకలు నిలిచిపోయిన దృశ్యం

చిన్నచింతకుంట,ఆగష్టు 31 ప్రభాతవార్త: గతరాత్రి నుంచి ఎడతెరిపి లేకుం డా కురుస్తున్న వర్షానికి మండలంలోని పడ్డమాన్, పర్కాపూర్ మధ్యలో ఉండే మన్నెవాగు బ్రిడ్జిపై వరద నీరు పోటెత్తింది. నర్వ మండలంలోని కుమారు లింగంపల్లి, నర్వ మండల కేంద్రానికి వెళ్లే అలాగే ఎమ్మెల్యే జిఎంఆర్ సొంత గ్రామమైన దమగ్నాపూర్ గ్రామానికి కూడా రాకపోకలు నిలిచిపోయాయి.ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షానికి వడ్డమాన్, సీతారాంపేట సమీపంలోని మన్నెవాగు బ్రిడ్జిపై నుంచి వరదతో ఉప్పొంగింది. స్థానికులు ఎవరు కూడా వరద నీటిలో దాటేందుకు ప్రయత్నించరాదని అక్కడ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎస్సై ఆర్.శేఖర్ తెలిపారు. పర్కాపూర్, దమగ్నాపూర్, కుమార్ లింగంపల్లి, నర్వ మండల కేంద్రానికి వెళ్లే ప్రయాణికులు వరద తగ్గుముఖం పట్టే వరకు ప్రత్నామయ మార్గాల ద్వారా ప్రయాణం చేయాలని ఎస్సై సూచించారు.

గ్రామాలకు రాకపోకలు బంద్

పొంగిపొర్లుతున్న వర్ని పెద్దవాగు

అడ్డాకుల,ఆగష్టు 31 ప్రభాతవార్త: గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అడ్డాకుల మండల పరిధిలోని వర్ని పెద్దవాగు రావడంతో వాగులో నిర్మించిన మట్టిరోడ్డు తెగిపోవడంతో ముత్యాలంపల్లి, వర్ని,పేరూర్,గ్రామాల ప్రజ లకు రాకపోకలు బంద్ అయ్యాయి.వాగు బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేసి ఉంటే మాకుఈపరిస్థితి ఉండేది కాదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు బ్రిడ్జి నిర్మా ణం పనులు త్వరగా పూర్తి చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని వాగు పరిసర ప్రాంతాలకు ఎవరు వెళ్లొద్దని అధికారులు రెడ్‌అలర్ట్ జారీ చేశారు.

నీటి ప్రవాహాలు వాగులు, వంకలు పట్ల జాగ్రత్తగా ఉండాలి

నారాయణపేట టౌన్,ఆగష్టు 31 ప్రభాతవార్త: జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకువాగులు, వంకలుపొంగి పొర్లుతున్నాయి.రోడ్లపై నుండి నీటి ప్రవాహంవెళుతున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కాలువలు, చెరువుల దగ్గరికి ఎవరూ వెళ్లరాదని, అలుగులు పారుతున్న రోడ్లపై చెరువుల వద్ద పోలీస్ అధికారులు సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తూ ప్రజలు, వాహనాలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు తెలిపారు.కార్యక్రమంలోసిఐ శివశంకర్,ఎస్సై వెంకటేశ్వర్లు షేర్నపల్లి వాగును పరిశీలించి నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు ఎవరు అటు వెళ్లవద్దని పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

నిట మునిగిన పంట పొలాలు

వణుకు పుట్టిస్తున్న వానలు

- నీట మునిగిన పంట పొలాలు
- పలుచోట్లో అలుగులు పారిన చెక్ డ్యాములు
- నిండిన కుంటలు, చెరువులు
- వానలతో వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎడతెరపిలేని వర్షాలు

తీవ్ర నష్టాల్లో బీరెల్లి రైతన్నలు

పంట పొలంలో మోకాల వరకు చేరుకున్న వర్షపు నీటీలో రైతు తెలుగు నరసింహులు

గద్వాల ఆగష్టు31 ప్రభాత వార్త: గత మూడు రోజులుగా కురుస్తున్న కుండ పోత వర్షాలకు పంట పొలాలు నీట మునిగాయి. ఈ భారీ వర్షాలకు పంటలు దెబ్బతినడంతో రైతన్నలు తీవ్ర నష్టాల్లో కురుకు పోయారు. గద్వాల మండలం బీరేల్లి గ్రామాల్లో కుండ పోత వర్షాల తో దాదాపు 15 ఎకరాలకు పైగా వరి పంట పొలాలు నీట మునిగి పోయాయి. గత రెండు నెలల క్రితం అప్పులు చేసి వేసుకున్న పంట పొలాల్లోకి భారీ వర్షాల కారణంగా నీట మునిగి పోవడంతో సంబంధిత రైతులు లబోదిబమంటున్నారు. పొలాల్లోని నీరు చేరుకోవడంతో సుమారు 10 లక్షల నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని నరసింహా రెడ్డి, నీలేశ్వర్‌రెడ్డి, నరసింహా, గోకారి , మద్దిలేటి, మహేష్ లకు సంబంధించిన పొలాలు నీట మునిగిపోయాయని బాధితులు తెలిపారు. పక్కనే చాపలచెరువులు వుండడంతో వాటికి సరైన కాలువలు లేకపోవడంతో పంట పొలాలు నీట మునిగాయని రైతులు వాపోతున్నారు.ఈ సమస్యపై చాపల చెరువుల యజమానులకు మొరపెట్టుకున్నా వారు పట్టించుకోవడం లేదని, చాపల చెరువులకు వర్షపు నీటిని పోయేవిధంగా కాలువలు తీస్తే ఏ సమస్య వుండదని రైతులు వేడుకుంటున్నారు. పంట పొలాల పక్కన వర్షపు నీరు అధికంగా చేరుకోవడంతో ఆ నీరు పోవుటకు సరైన కాలువలు లేక వర్షాలు కురిసిన ప్రతిసారి పంటల ముంపు బాధ తప్పడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.భారీ వర్షాలు కురిసిన పంటలు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులకు, సంబంధిత అధికారులకు ముంపు బాధితులు వేడుకుంటున్నారు.

నీట మునిగిన పంటలు

పెబ్బేరు ఆగష్టు 31 ప్రభాతవార్త: పెబ్బేరు మండలం పలు గ్రామాలలో భారీ వర్షాలకు నీట మునిగిన కాలువలు పంటలు సుగర్ గ్రామానికి చెందిన మహేష్ గౌడ్ తండ్రి నాగేంద్ర గౌడ్ మూడెకరాల పొలంలో వరి వేశారు భారీ వర్షం కారణంగా చేసు మొత్తం నీటి మాయం అయ్యింది. ప్రబుత్వం ఆదుకోవాలని వాళ్ళు కోరుతున్నారు. కాల్వకు చాలా చోట్ల అడ్డంగా బట్టలు కట్టడం వల్ల వర్షం వచ్చినప్పుడు ఇలా జరుగుతుందని వాపోతున్నారు.

పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే

నారాయణపేట టౌన్,ఆగష్టు 31 ప్రభాతవార్త: గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో శనివారం ఎమ్మెల్యే పర్ణికరెడ్డి నియోజకవర్గంలో నారాయణపేట, కోయిల్‌కొండ మండలాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. రైతులుసాగు చేసుకుని నీట మునిగిన పొలాలను పరిశీలించి రైతులకు ధైర్యాన్ని ఇచ్చారు. నారాయణపేట మండల పరిధిలోని అమ్మిరెడ్డిపల్లి గ్రామ శివారులోని యతనకుంటకు గండిపడడంతో కాల్వ పూడికపోవడం జరిగింది. రైతులతో ఎమ్మెల్యే మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. యుద్ధ ప్రాతిపదికన కుంటకు పడిన గండిని పూడ్చివేయాలని, పూర్తిస్థాయిలో శాశ్వత మరమ్మతు పనులు చేపట్టాలని అక్కడి నుంచి ఫోన్‌ద్వారా నీటిపారుదల శాఖ, అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అదేవిధంగా కోటకొండ, నెమ్ములపల్లి గ్రామాల చెరువులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పాడుబడిన ఇండ్ల మధ్యన, మట్టిమిద్దెలు ఉన్న ఇంట్లో నివసిస్తున్న వారికి వెంటనే ఖాళీ చేయించాలన్నారు. వర్షాల కారణంగా ప్రజలు ప్రమాద బారిన పడకుండా వారికి అన్ని వేళలా అందుబాటులో ఉంటూ అవసరమైన వారికి సహాయక చర్యలు అందించడానికి అధికారులు సూచించారు. రైతులు దిగులు పడాల్సిన అవసరం లేదని రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. విద్యుత్, రెవెన్యూ, నీటి పారుదల, పంచాయతీరాజ్‌శాఖ అధికారులను ఫోన్‌ద్వారా ఎమ్మెల్యే ఆదేశించారు.ఎమ్మెల్యే వెంటమండలపార్టీ అధ్యక్షులు శివారెడ్డి, రాజిరెడ్డి, వెంకిగౌడ్, అచలేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

పంట పొలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పర్ణికరెడ్డి

సంగంబండ ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తివేత

సంగంబండ ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తివేసిన దృశ్యం

మక్తల్,ఆగష్టు 31 ప్రభాతవార్త : రాజీవ్ బీమా ఎత్తిపోతల పథకంలో భాగంగా మక్తల్ మండలంలోని సంగంబండ వద్ద నిర్మించిన చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు భారీగా వరద ప్రవాహం వస్తుండడంతో శనివారం ప్రాజెక్టు నాలుగు గేట్లను అధికారులు అరమీటరు ఎత్తివేసి దిగువకు నీటిని వదిలారు. ప్రాజెక్టుకు ఎగువన శుక్రవారం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టుకు వరద నీరు పోటెత్తింది. దీంతో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారులు గేట్లను ఎత్తివేశారు. దీంతో దిగువన ఉన్నపెద్దవాగు పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు.

డి8 కాలువకు గండి

డి8 కాలువకు గండి పడి వృథాగా పోతున్న సాగునీరు

పాన్‌గల్ ఆగష్టు 31 ప్రభాతవార్త: గత రెండు రోజులుగా జెరుగా కురుస్తున్న వర్షాలకు ఆయా గ్రామాల్లో చెరువులు కుంటలు నిండి అలుగు పారడం ఊపందు కుంది..కాగా శుక్రవారం రాత్రి అత్యధికంగా కురిసిన వానలకు మండల పరిధి లోని దవాజిపల్లి గ్రామ సమీపంలో డి8 కాలువలకు రాత్రి కురిసిన అకాలవర్షానికి గండిపడితెగిపోవడంతో సాగు నీరు వృధాగా పోతుందని రైతులు గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి కాలువను సరిచేసి రైతులకు సాగునీరు అందించాలని మాజీ సర్పంచ్ వెంకటయ్య యాదవ్, రైతులు కోరారు.

వాన నీటితో మునిగిన తిరుమలగిరి ప్రాథమిక పాఠశాల ప్రాంగణం

బాలానగర్,ఆగష్టు 31 ప్రభాతవార్త: మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రాంగణం వర్షానికి మొత్తం నీటిలో మునిగిపోయింది. శనివారం ఈ మేరకు ప్రాథమిక పాఠశాల పరిసరాలు వ్యర్థంతో నిండిపోయాయి. దీంతో విద్యార్థులు ఉపాధ్యాయులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షపునీరు పాఠశాల ప్రాంగణంలో నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈ విషయం పట్ల స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

వర్షపు నీటితో నిండిపోయిన పాఠశాల ప్రాంగణం

అలుగు పారుతున్న శాఖాపూర్ చెరువు

అలుగు పారుతున్న శాఖాపూర్ చెరువు

అడ్డాకుల,ఆగష్టు 31 ప్రభాతవార్త: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అడ్డాకుల మండల పరిధిలో శాఖాపూర్ చెరువు అలుగు పారుతున్న సందర్భంగా రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కేఎల్ఐ ద్వారా వస్తున్న నీటితో కందూరు పెద్దవాగు శాఖాపూర్ చెక్‌డ్యాం అలుగు పారుతున్నాయి. ఈ సందర్భంగా శాఖాపూర్, గుడిబండ, పొన్నకల్, కొమిరెడ్డిపల్లి పరిసర ప్రాంతాల రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కందూరు పెద్దవాగు చెక్ డ్యాములు అలుగుపారడంతో చెరువులు నిండడంతో నీరు పుష్కలంగా ఉంటుందని భూగర్భ జలాలు పెరిగి బోరుబావులు పుష్కలంగా నీరందిస్తాయని వాటితో పరిపంటలకు నీరు పుష్కలంగా ఉంటుందని రైతులు, గ్రామప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

అడ్డాకుల మండలం వర్ని బ్రిడ్జిని పరిశీలించిన కలెక్టర్

బ్రిడ్జిని పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

అడ్డాకుల,ఆగష్టు31 ప్రభాతవార్త: వర్షాల కారణంగా పొంగి ప్రవహిస్తున్న రహదారులపై ప్రమాదాలు సంభవించకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి ఆదేశించారు. శనివారం ఆమె అడ్డాకుల మండలం వర్ని బ్రిడ్జితో పాటు అలుగు పారు తున్న శాఖాపూర్ చెరువును ఆకస్మికంగా తనిఖీ చేశారు. భారీ వర్షాల వల్ల ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్ రహదారులపై ఉన్న కల్వర్టులు, కాజ్‌వేలు పొంగి ప్రవహిస్తున్నట్లయితే ప్రజలు ప్రమాదంలో పడకుండా ఎర్రనిగుడ్డతో ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయాలని, అలాగే బారీకేడింగ్ ఏర్పాటు చేయాలని, ప్రజలు ఆ దారిగుండా రాకుండా దారిలేదు అని పేర్కొంటూ స్పష్టంగా అందరికి కనిపించే విధంగా బ్యా నర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కాగా నిన్నరాత్రి నుండి కురు స్తున్న భారీ వర్షాల కారణంగా అడ్డాకుల మండలం వర్ని బ్రిడ్జిపై నీరు పొంగి ప్రవహిస్తున్న కారణంగా రాకపోకలు నిలిచిపోయిన విషయాన్ని తెలుసుకుని పరిస్థితిని గమనించేందుకు జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా వర్ని బ్రిడ్జిని సందర్శించారు. అలాగే శాఖాపూర్ చెరువు దగ్గర అలుగు పారు తుండగా అక్కడ సైతం ఎర్రని గుడ్డతో ప్రమాద హెచ్చరిక ఏర్పాటు చేయాలని, పిల్లలు, మత్స్యకారులు, ఇతరులు అటువైపు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా శాఖాపూర్ చెరువుతో పాటు వర్ని బ్రిడ్జి దగ్గర గతంలో ఏవైనా ప్రమాదాలు సంభవించాయా? అని అడ్డాకుల తహసిల్దార్ మదన్‌మోహన్‌గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు.

నక్ష బాటను కబ్జా చేసిన ఘనత కీ॥శే॥ మాజీ ఎమ్మెల్యేదే

-మాజీ ఎమ్మెల్యేలపై తీవ్ర ఆరోపణలు... - వెల్దండ మండల పీఎసీఎస్ డైరెక్టర్ వావిళ్ల సంజీవ్‌కుమార్‌యాదవ్

కల్వకుర్తి, ఆగస్టు 31 ప్రభాతవార్త: గిరిజన సంక్షేమ గురుకులానికి భూదానం చేస్తున్నామని చెప్పి రైతుల పొలాలకు వెళ్లే నక్షా బాటలు కబ్జా చేసిన ఘనత కీ॥శే॥ మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డిదని వెల్దండ మండల పీఎసీఎస్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వావిళ్ల సంజీవ్‌కుమార్ యాదవ్ విమర్శించారు. శనివారం కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ యువ నాయకులు కడారి సంతుయాదవ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. మాజీ శాసనసభ్యులు ఎడ్మ కిష్టారెడ్డికి ప్రధాన అనుచరుడు శాంతాబాయి బంగ్లా స్థలాన్ని కబ్జా చేసింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. భవిష్యత్తులో రాజకీయంగా తనకు అడ్డుగా వస్తున్నాడని ఓ గిరిజన నేత అడ్డు తొలగించిన విషయం వాస్తవం కాదా అని ఆయన పేర్కొన్నారు. మరో మాజీ ఎమ్మెల్యే మృతి చెందిన నయీంతో సంబంధాలు కొనసాగించి కబ్జాలు, భూ దందాలు, సెటిల్‌మెంట్లు చేసిన విషయం కల్వకుర్తి ప్రజానీకానికి తెలుసునని, దానికి సంబంధించిన ఆడియో రికార్డులు బయట పెట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఆరోపించారు. ప్రస్తుత కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ వైఆర్ఆర్ కాంప్లెక్స్ భవనం వెనుక వైపు ఉన్న ఆర్‌ఆండ్‌బీ రోడ్డును ఆక్రమించారని, కల్వకుర్తి మున్సిపాలిటి పరిధిలో వెలసిన వెంచర్లలో మున్సిపల్ చైర్మన్‌తో పాటు పాలక వర్గానికి భారీగా ముడుపులు ముట్టాయన్నారు. తాను కుటుంబ సభ్యుల పేర్లతో రాజకీయం చేయడం లేదని, ప్రజల మనిషిగా ఎదిగానని సంజీవ్‌కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. వెల్దండ మండలంలో తన సొంత గ్రామానికి ఎంపీటీసీగా, పీఎసీఎస్ డైరెక్టర్, వైస్ చైర్మన్‌గా, మా తల్లి సర్పంచ్‌గా, జెడ్పీటీసీ సభ్యురాలుగా ప్రజల అభిమానంతో రాజకీయాలు చేశామని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ తన రాజకీయ అర్హత గురించి ప్రశ్నించే నైతిక హక్కు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, అతని అనుచరులకు లేదని ఆయన హెచ్చరించారు. కల్పితాలు, లేనిపోని మాటాలు మాట్లాడితే సహించేది లేదన్నారు. అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన హితవు పలికారు.

వయ్యారి భామతో ఆరోగ్య సమస్యలు

జడ్చర్ల,ఆగష్టు 31 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని నాగసాల గ్రామంలో పాలెం అగ్రికల్చర్ విద్యార్థులు రైతులకు వయ్యారిభామ కలుపు మొక్కపై అవగాహన కల్పించారు. వయ్యారిభామ అత్యంత ప్రమాదకరమైన కలుపుమొక్క అని తెలిపారు. ఈ మొక్కతో పంట దిగుబడి తగ్గడమే కాకుండా పశువుల ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపిస్తుందని తెలియజేశారు. మనుషులకు చర్మరోగాలు, శ్వాస సంబంధిత సమస్యలు, అలర్జీలు కలుగుతాయని చెప్పారు. వయ్యారిభామ నివారణ కొరకు అనేక పద్ధతులు అనుసరించవచ్చని తెలిపారు. చేతితో పీకడం, రసాయనిక నియంత్రణ (రై గ్రైఫోసేట్), పంటల మార్పిడి ఈ విధంగా సామూహిక కృషితో వయ్యారిభామను నియంత్రించవచ్చని రైతులకు సూచించారు. వయ్యారిభామ కలుపు నిర్మూలనపైఅవగాహనలో పాల్గొన్నవిద్యార్థుల్లోఇ.ఐమన్, ఆర్తి,నందిని,కళ్యాణి, మౌనిక, శ్రీకరిలు పాల్గొన్నారు.

బొటానికల్ గార్డెన్‌ను సందర్శించిన ఫారెస్టు బీట్ ఆఫీసర్లు

జడ్చర్ల,ఆగష్టు 31 ప్రభాతవార్త: జడ్చర్లలోని డా.బూర్గుల రామకృష్ణరావు ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ని అనుబంధంగా ఉన్న జీవ వైవిధ్య పరిశోధనా, విద్యా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర అటవి అకాడమీలో శిక్షణపొందుతున్న 35వ బాబ్ బీట్ ఆఫీసర్లు 33 మంది సందర్శించారు. వీరిని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. సుకన్య, గార్డెన్ సమన్వయకర్త డా. సదాశివయ్య, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వృక్షశాస్త్ర విభాగాధిపతి డా.నర్మదలు పర్యావరణహిత బొకేతో స్వాగతం పలికారు. గార్డెన్‌లోని వివిధ భాగాలను సదాశివయ్య చూపించి వివరించారు. బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో ఉన్న పాములను, అక్కడ భద్రపరిచిన అతిపెద్ద పాము కుబుసాన్ని గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా అంతర్జాతీయ గుర్తింపు పొందిన తెలంగాణ రాష్ట్ర హెర్బేరియంను సందర్శించారు. అనంతరం శిక్షణా అధికారులు మాట్లాడుతూ తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. గార్డెన్ అభివృద్ధి చేసిన తీరు ఆకర్షించిందన్నారు. విద్యార్థుల పాత్రపై హర్షం వ్యక్తం చేశారు. శిక్షణాధికారుల సమన్వయకర్త రామమోహన్ మాట్లాడుతూ మేమంతా అటవిశాఖలో పని చేస్తున్న ఎక్కువ అడవుల సంరక్షణ గురించి తెలుసుకోలేకపోతున్నామని, కానీ ఈ కళాశాలలో ఏర్పాటు చేసిన తెలంగాణ బొటానికల్ గార్డెన్ ఒక్కటీ చూస్తే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాల్లో ఉన్న అడవులు చూసినట్టే అన్నారు. అంత అద్భుతంగా గార్డెన్ ఉందన్నారు. కార్యక్రమంలో విద్యార్థి రాహుల్, వాలంటీర్లు అనసూయ, ఇందు పాల్గొన్నారు.

శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి : ఎస్పీ డి.జానకి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 31 ప్రభాతవార్త : పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవి విరమణ పొందిన ఇద్దరు పోలీస్ అధికారులు ఏఎస్సై రంగయ్య, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీ నారాయణలను ఎస్పీ తన కార్యాలయంలో తన కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన వారిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారిని కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గపడాలనితెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని తెలిపారు. అలాగే జిల్లా ఆర్మ్ రిజర్వ్ పోలీస్‌లో గత ఏడాది నుంచి విధులు నిర్వర్తిస్తున్న ఆర్ఐ శ్రీను, జిల్లా నుండి నల్గొండ జిల్లాకు బదిలీ అయి శనివారం రిలీవ్ అ య్యి వెళ్తున్నందున వీడ్కోలు సన్మాన సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్‌కుమార్, డిసిఆర్‌బి డీఎస్పీ రమణారెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఏఓ రుక్మిణిబాయి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి : జిల్లా ఎస్పీ

ఇటిక్యాల ఆగష్టు 31 ప్రభాతవార్త: ఇటిక్యాల పోలీస్ స్టేషన్ లో ఏఎస్సై గా విధులు నిర్వహిస్తూ శనివారం పదవి విరమణ పొందుతున్న జి. వెంకటేశ్వర్లు ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి టి. శ్రీనివాసరావు, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ అనేది అనివార్యం అని, సుమారు 34 సంవత్సరాలుగా ఆయా పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వర్తించి హెడ్ కానిస్టేబుల్ గా ఏఎస్సై గా పదోన్నతి పొంది నేడు పదవీ విరమణ పొందుతున్న వెంకటేశ్వర్లు పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయూరారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. వారు రిటైర్మెంట్ అయినప్పటికి పోలీసు కుటుంబంలో సభ్యులేనని పోలీస్ శాఖ తరపున వారికి, వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామని జిల్లా ఎస్పీ అన్నారు. అలాగే రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్ని రకాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూడాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై కుటుంబ సభ్యులు, సూపరింటెండెంట్ నయీం, సీసీ లోహిత్ కుమార్ పాల్గొన్నారు.

వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చిన్నచింతకుంట,ఆగష్టు 31 ప్రభాతవార్త : మండలంలోని ఆయా గ్రామాలలో గతరాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహసిల్దార్ కృష్ణయ్య తెలిపారు. శనివారం తన ఛాంబర్‌లో మండల వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు ఇప్పటివరకు 62.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మట్టిమిద్దెలు, పూరి గుడిసెలలో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలు అనగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, కమ్యూనిటీ భవనాల్లో, రైతువేదికలో ఉండే విధంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కృష్ణయ్య ఆదేశించారు.అలాగే రైతులు వ్యవసాయబోర్ మోటారు వద్దకు వెళ్ళేటప్పుడు విద్యుత్ వైర్లు ఉంటాయి. తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలను ఇనుప కరెంటు స్థంభాల దగ్గరకు, చెక్‌డ్యాం, ఊకశే ట్టివాగు వైపు వెళ్లకుండా చూడాలని కోరారు. ప్రజలందరూ ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటితో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అదేవిధంగా ఇంటి పరిసర ప్రాంతాలలో నీటినిల్వ ఉంచకుండా చూడాలని నీరు నిల్వ ఉండడం వలన దోమలు వ్యాపించి అనారోగ్యానికి గురవుతారని తహసిల్దార్ తెలిపారు. మండల ప్రజలు ప్రతి ఒక్కరు నీటిని వేడిచేసి చల్లార్చిన తర్వాత తాగాలని ఆయన తెలిపారు.

వర్షానికి కూలిన ఇంటి పైకప్పు తప్పిన ప్రమాదం

బిజినేపల్లి,ఆగష్టు 31 ప్రభాతవార్త: నందివడ్డెమాన్ గ్రామంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు శనివారం ఉదయం ఒకసారిగా కుందేటి ఆశమ్మ ఇంటిగోడ పైకప్పు కూలి కిందపడింది. బాధిత వృద్ధురాలు కుందేటి ఆశమ్మ, మనుమడు ఇంటి బయట ఉండడంతో ప్రాణాపాయం తప్పిందని గ్రామస్తులు అంటున్నారు. నిరుపేద అయిన వృద్ధురాలు ఇల్లుకూలి నిరాశ్రయులు కావడంతో గ్రామానికి చెందిన రాజేష్‌శెట్టి, విష్ణువర్ధన్‌రెడ్డిలు తమవంతుగా రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేసి వారికి అన్ని విధాలా అండగా ఉండి అవసరమైన నిత్యావసర వస్తువులు ఇప్పించడంతో పాటు తహసిల్దార్ శ్రీరాములుకు సమాచారం ఇచ్చి ప్రభుత్వ పరంగా ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని కోరారు. అలాగే ముసుకు వర్షాలకు ఇండ్లు కూలిన పేదలందరికి వెంటనే ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.

మడుగును తలపిస్తున్న అప్పంపల్లి బస్టాండ్ కూడలి

నీటి ఒత్తిడితో గండిపడిన గొలుసు కుట్టుకాలువ

చిన్నచింతకుంట,ఆగష్టు 31 ప్రభాతవార్త : ఉమ్మడి మండలంలోని అప్పంపల్లి బస్టాండ్ సమీపంలో రోడ్డుమీద చినుకు పడితే చాలు చిత్తడిగా మారి మడుగును తలపిస్తుంది. భారీగా వర్షపునీరు నిలుస్తూ ప్రయాణీకులకు ఇబ్బందిగా మారుతుంది. రోడ్డుపై ఇలాగే నిలిచి ఉండడంతో అటువైపుగా వచ్చిపోయే వాహనదారులు అవస్థలకు గురవుతున్నామని వాపోతున్నారు. నిన్నటి నుంచి కురుస్తున్న వర్షాలకు బస్టాండ్ కూడలిలో వరదనీరు నిలిచిపోవడంతో ఆర్టీసి బస్సు సర్వీసులు ప్రైవేట్ పాఠశాల బస్సులు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణీకులు విద్యార్థులు తీవ్ర అవస్థలను ఎదుర్కొన్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు. అదేవిధంగా ముచ్చింతల గ్రామ సమీపంలోని అప్పంపల్లి చెరువుకు వచ్చే గొలుసుకట్టు కాలువ అకాల వర్షాల కారణంగా వరద ఒత్తిడి కారణంగా కాలువకు గండి పడింది. వెంటనే నీటి పారుదలశాఖ అధికారులు దృష్టి సారించి వెంటనే మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మడుగును తలపిస్తున్న అప్పంపల్లి బస్టాండ్ కూడలి

ముచ్చింతల వద్ద గండిపడిన గొలుసుకట్టు కాలువ

ముసురేసింది

- వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఎడతెరపు లేని వర్షాలు
- కూలిపోతున్న మట్టి మిద్దెలు, పాంగిపోర్లుతున్న వాగులు కుంటలు
- పాతబడిన ఇండ్ల నుంచి పొంచి ఉన్న ప్రమాదాలు
- శానిటేషన్ మరిచిన సానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ అధికారులు
- కనిపించని సహాయక చర్యలు
- ప్రత్యేక అధికారుల జాడ ఎక్కడ?

శ్రీరంగపురం మండలంలో కూలిపోయిన ఇల్లు

మృతి చెందిన వడ్డే బుచ్చన్న

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 31 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా వ్యాప్తంగా గత వారం రోజుల నుండి ఎడతెరిపులేని భారీ వర్షాలు కురుస్తున్నాయి, పాత ఇండ్లను ఖాళీ చేయించడంలో రెవెన్యూ అధికారులు నిద్ర అవస్థలు మునిగిపోయారు, వర్షాకాలం వస్తుంది అంటేనే ముందు జాగ్రత్త తీసుకొని పాత బడిన ఇండ్లను గుర్తించి వారిని కాళీ చేయించడంలో రెవెన్యూ అధికారులు విఫలమయ్యారు, కూలిపోయిన తర్వాత తూతు మంత్రంగా పంచనామాల పేరుతో అక్కడికి వెళ్లి హడావిడి చేయడం స్టార్ట్ చేస్తుంటారు, ప్రమాదం జరగక ముందు హెచ్చరికలు జారీ చేసి ప్రమాదాలను అరికట్టవచ్చు, అధికారులు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజల నుంచి విమర్శలు ఎత్తమవుతున్నాయి.

శ్రీరంగపురం మండలంలోని అర్ధరాత్రి కూలిన మిద్దె.. శ్రీరంగపురం మండలంలోని శుక్రవారం అర్ధరాత్రి సమయంలో పాత బడిన మిద్దె కూలిపోయింది. పట్టణ ఎస్సై వెంకటేష్ వివరాల ప్రకారంగా, అర్ధరాత్రి సమయంలో ఇంట్లో ఒంటరిగా నివసిస్తున్న వడ్డే బుచ్చన్న 70 సంవత్సరాలు ఒకే సారి పై కప్పు మీద పడిపోవడంతో అక్కడికక్కడే మరణించాడు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ప్రమాదాలను కొని తెచ్చుకోకుండా ప్రతి ఒక్కరు చైతన్యం కావాలని హెచ్చరిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి వనపర్తి జిల్లా ప్రజలకు పోలీసుల ఉన్నత అధికారులు సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు అందిస్తున్నారు.ఈ మధ్యకాలంలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లు, మట్టి మిద్దెలు గుడిసెలుతదితర నివాస ప్రాంతాల ప్రమాదానికి గురి అవుతున్నాయి,భారీ వర్షాల వల్లప్రజలు చెట్ల కింద, కరెంటు స్తంభాల కింద, కరెంటు వైర్ల కింద, మట్టి మిద్దెలు, పూరి గుడిసెలు ఇండ్లలో నివాసం ఉండకుండా ముందు జాగ్రత్త తీసుకోవాలి. ఏ క్షణంలో ఈ వర్షాల వల్ల కరెంటు వైర్లు తెగపడే ప్రమాదం ఉంటుంది. విపరితమైన గాలి వర్షానికికరెంటు వైర్లు తెగిపడేప్రమాదం ఉంటుంది, విపరీతమైన గాలి వర్షానికి కరెంటు షాక్ తో పాటు ఇల్లు కూడా కూలిపోతున్నాయి. గ్రామీణ ప్రాంత ప్రజలతో సహా పట్టణ ప్రజలు కూడా ఈ విషయం పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు చేస్తున్నాం..

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎక్కడ జారీ చేస్తున్నామని ఆర్డిఓ పద్మావతి మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. అవసరమైతే బయటికి రావాలి. ప్రత్యేకంగా రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, విద్యావంతులు ప్రజలను చైతన్యం చేసి అవగాహన కల్పించాలని కోరుతున్నాం. వనపర్తి పట్టణ మున్సిపాలిటీలో స్లమ్ ఏరియా మురికివాడలో ప్రజలను అప్రమత్త చేయడానికి సంబంధిత కౌన్సిలర్లు రాజకీయ నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. రాష్ట్రంలో, ఇప్పటికే ప్రమాదం పొంచి ఉన్న సంగతి వాతావరణ శాఖ హెచ్చరికలు కూడా జారీ చేసిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. దయచేసి వనపర్తి పట్టన ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురైన కూడా పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు, విద్యుత్ శాఖ అధికారులు కూడా ఎక్కడ విద్యుత్తు వైర్ల పట్ల, స్తంభాల పట్ల నిర్లక్ష్యం వహించకుండా తగు జాగ్రత్తలు పాలించాలి. పోలీసులు ఎప్పటికప్పుడు ప్రజల కోసం ప్రజాసేవ కోసం పనిచేస్తున్నారని ఇందుకోసం ప్రజలు కూడా సంపూర్ణంగా సహకరించాలి.

-ఆర్డిఓ పద్మావతి

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

కల్వకుర్తిటౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పిలుపుమేరకు సెప్టెంబర్ 2న బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జి శేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ అధ్యక్షతన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్‌చార్జి శేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీజేపీ పార్టీ సభ్యత్వాన్ని ప్రతి మూడు సంవత్సరాలకొకసారి నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా సెప్టెంబర్ 2న ప్రారంభించే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి కార్యకర్త భాగస్వామ్యం కావాలన్నారు. ప్రతి బూత్‌లో 200కు తగ్గకుండా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, దేశంలో మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ నీరుకంటి రాఘవేందర్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్రశేఖర్‌రెడ్డి,నాయకులు పాలకుర్లరవిగౌడ్, గుర్రాల రాంభూపాల్‌రెడ్డి, గంగాధర్, విజయ్, నరేష్‌గౌడ్, శ్రీధర్, చందు ఉన్నారు.

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మిన్) కృష్ణకాంత్‌కు పదవీ విరమణ శుభాకాంక్షలు

కొత్తకోట ఆగష్టు31 ప్రభాతవార్త: కొత్తకోట మండల పరిధిలోని పామాపురం గ్రామానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి వారణాసి సుధాకర్ చారి పదవీ విరమణ పొందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఎ,ఎం,పి అండ్ ఏఎం) సరాబు కృష్ణకాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హైదరాబాదులోని బస్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఇ.డి (ఎ) ని కలిసి అభిమానాన్ని చాటుకున్నారు. సంస్థలో సుదీర్ఘంగా 36 ఏళ్ల పాటు వివిధ హోదాలో సేవలు అందించి పదవీ విరమణ పొందటం ఒకింత బాధగా ఉన్నా ఆయన శేష జీవితం హాయిగా గడవాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఎంత పై హోదాలో ఉన్నా సిబ్బందిని ఆత్మీయంగా పలుకరించడంలో ఐ.డి ముందు వరుసలో ఉంటారని, ఆయనకు సంపూర్ణ ఆయుస్సు భగవంతుడు ప్రసాధించాలని సుధాకర్ కోరుకున్నారు.

భక్తి శ్రద్ధలతో శని త్రయోదశి

బిజినేపల్లి,ఆగష్టు31 ప్రభాతవార్త: నందివడ్డెమాన్‌లోని శనీశ్వర స్వామికి శనివారం భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా తిల, తైలాభిషేకాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ భక్తుల జన్మ, గోత్ర రిత్యా గ్రహదోషాలు తొలగుటకు శనిగ్రహ శాంతికోసం శనీశ్వర స్వామిని శనివారం పూజించాలని సూచించారు. శనీశ్వరస్వామిని నల్లని వస్త్రాలు ధరించి నల్ల నువ్వులు, నువ్వుల నూనె, జిల్లెడు ఆకులు, పూలు, జమ్మి ఆకులతో పూజించాలని తెలిపారు. అనంతరం రుద్ర శివుడి ఆలయంలో అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు గోపాల్రావు, వీరశేఖర్,ప్రభాకరాచారి, అర్చకులుగవ్వమఠం శాంతికుమార్, ఉమ్మయ్య, జయంత్, సిబ్బంది గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బ్రెయిన్ స్టోక్‌తో కళాశాల అధ్యాపకుడు మృతి

కల్వకుర్తి, ఆగస్టు 31 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కళాశాల అధ్యాపకులుగా విధులు నిర్వర్తిస్తున్న మొహమ్మద్ నయీమ్ (50) నెల రోజులుగా మెదడకు సంబంధించిన బ్రెయిన్ స్టోక్‌తో బాధపడుతూ శనివారం ఉదయం మృతి చెందారు. కళాశాల అధ్యాపకులు నయీమ్ మృతి చెందడంతో కళాశాలప్రిన్సిపాల్ రాంరెడ్డి, అధ్యాపకులు సదానందంగౌడ్, మహేష్, రాజేష్‌లతో పాటు విద్యార్థులు సంతాపం వ్యక్తం చేశారు.

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చందు ముదిరాజ్

కల్వకుర్తిటౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణానికి చెందిన చందు ముదిరాజ్‌ను బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఇటీవల ఎంపికయ్యారు. కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎంపికైన చందు ముదిరాజ్‌ను పట్టణ బీజేపీ నాయకులు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చందు ముదిరాజ్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో బీజేవైఎం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికకు సహకరించిన బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారికి, రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

భారీ వర్షాల కారణంగా పాత ఇళ్లల్లో ఉండరాదు

మహ్మదాబాద్,ఆగష్టు 31 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నందున జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎవరు కూడా పాత ఇళ్లల్లో, మట్టి మిద్దెలు ఉన్న ఇళ్లల్లో నివసించరాదని మహ్మదాబాద్ ఎస్సైశేఖర్‌రెడ్డి తెలిపారు. అలాగే మహ్మదాబాద్ మండల కేంద్రంలో ఉన్న బ్రాహ్మణుల చెరువు అలుగు పారుతున్నందున పక్కనే ఉన్న జాతీయ రహదారి బ్రిడ్జి పనులు పూర్తి కానందున నాళాలలో మట్టి ఇరుక్కుపోయి నీరునిలిచి వాహనాల రాపోకలకు ఇబ్బంది ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఎస్సై వెంటనే బ్రిడ్జి దగ్గరికి వెళ్లి రోడ్డు విస్తరణ పనులు చేసి సిబ్బందిని పిలిపించి నాలాలో ఇరుక్కుపోయిన మట్టిని తొలగించేలా చేసి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూశారు. ఈ పనులు దగ్గరుండి చేయిస్తున్న ఎస్సై శేఖర్‌రెడ్డిని చూసిన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

◆ వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 31 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలో ఈ నెల 23న చాణక్య ఉన్నత పాఠశాలలోని ఓగదిలో సమాజ్ చేసుకున్నారనే విషయంపై వనపర్తి పట్టణ పోలీసులు కేసు నమోదు చేశాం అన్ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ సూన్నిమైన ఈ అంశంపై రాదాంతం చేయరాదని, పట్టణంలో శాంతి భద్రతలను విఘాతం కలిగించే శక్తులను అవకాశం ఇవ్వవద్దనే సదుద్దేశంతో ఇరువర్గాల పెద్దలు పోలీసులకు సహకరించారు. చిన్న చిన్న సంఘటనలు సాకుగా చూపి వనపర్తి పట్టణంలో అరచాక శక్తులు చెలరేగే ప్రయత్నం చేస్తే చట్టం చూస్తూ ఊరుకోదని అరాచక శక్తులను జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఇలాంటి సమయంలోనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీసలకు సహకరించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే శక్తుల ఆట కట్టించాలని ఆయన ప్రజలకు సూచించారు. వనపర్తి జిల్లా పోలీస్ యంత్రాంగంపై మాకు పూర్తి నమ్మకం ఉందని వ్యక్తం చేసిన అన్నదమ్ముల వలె పండుగలు కలిసిమెలిసి చేసుకుంటాము బయట హైదరాబాద్ ఇతర ప్రదేశాల నుంచి వచ్చిన వ్యక్తులు అనవసరంగా మతకలహాలు సృష్టించాలనిఉద్దేశంతో సోషల్ మీడియాలో అసత్యపు మేసేజ్ లు ఫార్వర్డ్ చేసి పబ్లిక్ ను పక్కదోవ పట్టిస్తున్నారని మత పెద్దలు అన్నారు. మహమ్మద్‌అబ్జాలు